# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 26 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 26 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# రేవంత్‌కు ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు

## కేరళం ప్రభుత్వ 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' పురస్కార ప్రదానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్--2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు' లభించింది. కేరళంలోని నిలంబూరులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. దివంగత కేరళం కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ అవార్డును ఏర్పాటు చేసింది. పురస్కారం కింద రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌కు సేవలందించిన ఆయన కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. నీలంబూర్‌తో పాటు కేరళలో కాంగ్రెస్ పార్టీకి బలమైన శక్తిగా నిలిచారని పేర్కొన్నారు. అవార్డును అందుకోవడం గౌరవంగా ఉందన్నారు. దేశ రాజకీయాల్లో కేరళంకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. వాతావరణ నిపుణులు రుతుపవనాల కోసం కేరళ వైపు ఎలా చూస్తారో.. దేశ రాజకీయాలను అర్థం చేసుకునే విషయంలోనూ కేరళంను ఒక సంకేతంగా చూడవచ్చని వ్యాఖ్యానించారు. 1991లో కేరళంలో కరుణాకరన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయ్యారని, 1996లో కేరళంలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయిందని గుర్తుచేశారు. 2001లో ఏకే ఆంటోనీ ..మిగతా 2లో



# బై బై గణేశా

## ప్రశాంతంగా నిమజ్జనం.. పకడ్బందీ బందోబస్తు

### హైదరాబాద్‌లో 25 వేల మంది పోలీసులతో భద్రత.. అడుగడుగునా డ్రోన్లతో నిఘా.. మంత్రి పొన్నంతో కలిసి డీజీపీ సీవీ ఆనంద్ ఏరియల్ సర్వే... పది రోజుల ఉత్సవాల్లో 13 మంది మృతి 26 మందికి గాయాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. రాష్ట్ర పోలీసు శాఖ తీసుకున్న పకడ్బందీ భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన ట్రాఫిక్ నియంత్రణల కారణంగా నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగింది. హైదరాబాద్ నగరంతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నారాయణపేట సహా అన్ని జిల్లాల్లో లక్షలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరాయి. శుక్రవారం జరిగిన నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లపై రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 1.24 లక్షల పైచిలుకు విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు డీజీపీ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఎనిమిది ఎక్కువ అని పేర్కొన్నారు. ఇక అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, వ్యక్తిగత గృహాల్లో ప్రతిష్ఠించిన చిన్న విగ్రహాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య సులభంగా మూడున్నర లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ఉంటుందని ..మిగతా 2లో





## గోదావరిలో వరద పోతుంటే..

# బురద రాజకీయాలేనా

### ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు

### నీళ్లు లేక సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నడవని పరిస్థితి

### ఎండిన రిజర్వాయర్లకు కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యమే కారణం

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

2



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే ..మిగతా 2లో

## 30న సిరిసిల్లలో రేవంత్

# బహిరంగ సభ

### మరో రెండు వారాల్లో సిద్దిపేటలో సభకు సన్నాహాలు

### టిఆర్ఎస్ అగ్ర నేతలను ఉక్కిరి బిక్కిరి చేసేందుకు కాంగ్రెస్ వ్యూహాలు

### కేటీఆర్ హరీష్ కట్టడికి కాంగ్రెస్ వ్యూహం

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో మరోసారి హైవోల్టేజ్ రాజకీయం నడుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా దెబ్బతీసేందుకు, ఆ పార్టీ అగ్రనేతలను వారి సొంత గడ్డపైనే కట్టడి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్ వేశారు. ఒకప్పుడు కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్నే గులాబీ పార్టీపై అమలు చేసేందుకు సీఎం రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం ..మిగతా 2లో



## దేశవ్యాప్తంగా

# కాంగ్రెస్ ఆందోళనలు

### పలుచోట్ల జలఫిరంగుల ప్రయోగం

2



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా

# 'సుప్రీం'లో పిటిషన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

'సర్' అంశంపై ఎన్నికల కమిషన్ లో విభేదాలు ఏర్పాడ్డాయంటూ వచ్చిన వార్తలపై రాజకీయ దుమారం తీవ్రమవుతోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అభిశంసనకు విపక్షాలు సిద్ధమవుతుండగా.. తాజాగా ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. జ్ఞానేశ్ కుమార్ కు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఆయనపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి పిటిషన్ వేశారు.ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండా.. జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన మార్గదర్శకాలు, చేపట్టిన సాఫ్ట్‌వేర్ మార్పులన్నీ రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. సర్‌కు సంబంధించిన ..మిగతా 2లో




## ఈ-కేవైసీ పూర్తయితేనే

# పీఎం కిసాన్ నిధులు

### మూడు మార్గాల్లో పూర్తి చేసుకునే వెసులుబాటు

2

# గోదావరిలో వరద పోతుంటే.. బురద రాజకీయాలేనా

**మొదటి పేజీ తరువాయి...**

రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు.ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుంది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది.

ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుంది. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుంది.

మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. అయితే రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి కోసం రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంటే, మీరు మాత్రం నదుల్లో వస్తున్న నీళ్లను లిఫ్ట్ చేయకుండా కిందకు వదిలిపెడుతున్నారు.

ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకొని అన్ని మోటార్లను నడిపి నీళ్ళు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా మీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మీరు చేస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతున్నది. జలకళతో కనిపించాల్సిన రిజర్వాయర్లు ఎండిపోయి కనిపిస్తున్నాయంటే దానికి కారణం నీటి నిర్వహణలో మీ ప్రభుత్వ వైఫల్యం.

ఇప్పటికైనా కళ్లు తెరవండి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదు మంత్రిగారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయాలను పక్కన పెట్టి రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాలని, ప్రకృతిపై నెపం నెట్టి రైతులకు సాగు నీళ్లు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా

# ‘సుప్రీం’లో పిటిషన్

**మొదటి పేజీ తరువాయి...**

నిర్ణయాలు చట్టవిరుద్ధమని ప్రకటిస్తూ.. ‘ఫామ్-6’ను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. సర్ ప్రక్రియ సమయంలో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది పేర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగించారన్న ఆరోపణలున్నాయని, వాటిపై సిట్‌తో దర్యాప్తు జరిపేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం విధుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ.. జ్ఞానేశ్ కుమార్‌తో పాటు, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీశ్ గార్గ్, ఈసీ ఐటీ హెడ్ సీమా ఖన్నాపై క్రిమినల్ విచారణ జరపాలని అభ్యర్థించారు.

**సీఈసీని తొలగించాలంటే..**

జెన్-జీ ఓటు హక్కును అడ్డుకుంటున్నారు: కాంగ్రెస్

మరోవైపు, ఈ వ్యవహారం నేపథ్యంలో సీఈసీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి ఘాటు విమర్శలు చేసింది. జెన్-జీకి ఓటు హక్కు కల్పించకుండా ఆయన అడ్డుకుంటున్నారని ఆరోపించింది. “2024 నుంచి స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియను జ్ఞానేశ్ కుమార్ నిలిపివేశారు. ఈ ప్రక్రియతో 18ఏళ్లు నిండినవారు ఓటరు జాబితాలో చేరే అవకాశం ఉండేది. ఓవైపు, జెన్-జీకి ఓటు హక్కు లేకుండా చేస్తూ.. మరోవైపు ఓటు బాధ్యతలపై ఆయన యువతకు ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటు. ఇప్పుడు ఓటు చోరీ గురించి బయటపడిన తర్వాత సీఈసీ ప్రజలకు ముఖం చూపించలేకపోతున్నారు” అని కాంగ్రెస్ విమర్శించింది






### ఈ-కేవైసీ పూర్తయితేనే

# పీఎం కిసాన్ నిధులు

## మూడు మార్గాల్లో పూర్తి చేసుకునే వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 24వ విడతగా రూ.2,000 పొందాలంటే లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ (వఐజఅ) పూర్తి చేసుకోవాల్సిందేనని స్పష్టమైంది. గతంలో 23వ విడత సమయంలో ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి ఖాతాల్లో నగదు జమ కాలేదు. ప్రస్తుతం అధికారిక పోర్టల్‌లో సాధారణ రైతులకు నేరుగా కేవైసీ చేసుకునే అవకాశం అందుబాటులో లేకపోవడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మూడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ ప్రక్రియను ముగించవచ్చని అధికారులు వెల్లడించారు.

సీఎస్‌సీ కేంద్రాల ద్వారా: గ్రామాల్లోని కామన్ సర్వీస్ సెంటర్ల (అరీఅ) వీఎల్ఈ లాగిన్ ద్వారా ఆధార్ కార్డు, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ వివరాలు అందించి బయోమెట్రిక విధానంలో కేవైసీ చేసుకోవచ్చు. దీనికి ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు రుసుము మాత్రమే చెల్లించాలి.

మొబైల్ ఫేస్ రికగ్నిషన్: స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ప్లేస్టోర్ నుంచి ‘పీఎం కిసాన్’తో పాటు ‘ఆధార్ ఫేస్ ఆర్‌డీ’ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పీఎం కిసాన్ యాప్‌లో బెనిఫిషియరీగా లాగిన్ అయి, ‘ఫేషియల్ ఈ-కేవైసీ’ ఎంపిక చేసుకుని కెమెరా ద్వారా ముఖాన్ని స్కాన్ చేసి క్షణాల్లో కేవైసీ పూర్తి చేయవచ్చు.

అధికారిక లాగిన్ల ద్వారా: క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ, స్థానిక ప్రభుత్వ సిబ్బంది వద్ద ఉండే అధికారిక స్పెషల్ లాగిన్ల సాయంతోనూ పెండింగ్ కేవైసీని పూర్తి చేసుకునే సదుపాయం ఉంది.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు

## పలుచోట్ల జలఫిరంగుల ప్రయోగం






**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)పై ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చేపట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నేతలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఢిల్లీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బారికేడ్లను తొలగించుకొని ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు దూసుకెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకొని నిర్బంధించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే చూస్తూ కూర్చోబోమని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ అన్నారు. అంతకుముందు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రూపంలో ఉన్న మాస్క్‌లను ధరించి.. యూత్ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఆందోళన చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్‌ను పోలీసులు నిర్బంధించారు. బిహార్ రాజధాని పట్నా, చండీగఢ్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. ఇదే తరహా ఆందోళనలు కోల్‌కతా, జమ్మూ తదితర ప్రాంతాల్లోనూ జరిగాయి.



# రేవంత్‌కు ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రిగా ఉండగా 2004లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. 2026లో కేరళంలో కాంగ్రెస్ మళ్లీ విజయం సాధించడంతో కొత్త రాజకీయ గాలి మొదలైందని రేవంత్‌రెడ్డి అన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడాలి**

ప్రస్తుతం దేశంలో మతతత్వ శక్తుల నుంచి ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, ఓటు హక్కును పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ‘ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎన్నికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం’ జరుగుతున్నాయంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని.. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు అధికారాన్ని, పదవులను త్యజించారని రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు వ్యక్తిగత రాజకీయ ఆశలు లేవని, గత రెండు దశాబ్దాల్లో జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వంటి వివిధ పదవుల్లో పనిచేశానని గుర్తుచేశారు. ‘ఇక నా ముందున్న ఏకైక లక్ష్యం రాహుల్‌గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడటం’ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### 30న సిరిసిల్లలో రేవంత్

# బహిరంగ సభ

**మొదటి పేజీ తరువాయి...**

వహిస్తున్న నియోజకవర్గాలపై సీఎం రేవంత్ ప్రత్యేకంగా కన్నేశారు.ఈ వ్యూహంలో భాగంగా ప్రతిపక్ష ముఖ్య నేతలను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వరుస బహిరంగ సభలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వచ్చేనెల రెండో వారంలో హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలోనూ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతోంది.ఈ రెండు నియోజకవర్గాల తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ టార్గెట్‌గా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. కేసీఆర్ అసైన్డ్ భూముల లెక్కలు, గత ప్రభుత్వ హయాంలోని భూ ఆక్రమణలపై స్పష్టమైన లెక్కలు తేలాక, గజ్వేల్‌లో బహిరంగ సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ముందుగా స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో రాజకీయ వ్యూహాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. కేవలం మాటల యుద్ధమే కాకుండా అభివృద్ధి పనులతో ప్రజల ముందుకు వెళ్లి, ఆపై ప్రత్యర్థులపై రాజకీయ దాడి పెంచాలనేది ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, బీఆర్ఎస్ అగ్రనేతలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బలమైన కాంగ్రెస్ నేతలకు ఇక్కడ ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నారు. అభివృద్ధి ఎజెండాతో మొదలై ఫైనల్‌గా పూర్తిస్థాయి రాజకీయ వ్యూహంతో ముగిసేలా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

# బై బై గణేశా

**మొదటి పేజీ తరువాయి...**

అంచనా వేశారు. పోలీసు శాఖ ప్రత్యేకంగా రూపొందించిన ఇన్‌స్టాలేషన్ అండ్ ఇమర్షన్ పోర్టల్ ద్వారా మండపాల నిర్వాహకులు, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకుని విగ్రహాల వివరాలను పక్కాగా నమోదు చేసినట్లు డీజీపీ వివరించారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయానికే రాష్ట్రవ్యాప్తంగా 63,350 విగ్రహాల నిమజ్జనం పూర్తి కాగా, మరో 32 వేల విగ్రహాలు నిమజ్జనానికి క్యూలో ఉన్నాయని, శనివారం ఉదయం నాటికి ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

**మంత్రి పొన్నంతో కలిసి ఏరియల్ సర్వే**

హైదరాబాద్ నగరంలోనే నిమజ్జన బందోబస్తు కోసం సుమారు 25 వేల మంది పోలీసులను మోహరించినట్లు డీజీపీ తెలిపారు. ఇందులో 15 వేల మంది స్థానిక సిటీ పోలీసులు కాగా, మిగిలిన 10వేల మందిని జిల్లాల నుంచి ప్రత్యేకంగా రప్పించారు. హైదరాబాద్ నగర విస్తీర్ణం పెరిగిన దృష్ట్యా శంషాబాద్, రాజేంద్రనగర్ లాంటి ప్రాంతాలకు అదనపు బలగాలను కేటాయించారు. సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలో కూడా అదనపు సివిల్, ఏపీఎస్‌పీ ఫోర్స్‌ను అందించారు. టీజీఎస్పీ బెటాలియన్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆర్ఏఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఆక్టోపస్, గ్రేహౌండ్స్‌తో పాటు మౌంటెడ్ పోలీసులు, డాగ్ స్క్వాడ్స్‌ను కూడా భద్రతా విధుల్లో వినియోగించారు. హైదరాబాద్ నగరంలో13 డ్రోన్లను మోహరించి, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అధికారులకు బర్డ్ ఐ వ్యూ అందించారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డీజీపీ శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి ఊరేగింపు రూట్లను, ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశీలించారు. శుక్రవారం ప్రార్థనల కారణంగా ఆయా వర్గాల మనోభావాలను గౌరవిస్తూ ఉదయం ఊరేగింపులు కాస్త ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ, సాయంత్రానికి వేగం పుంజుకున్నాయని డీజీపీ తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా 13 మంది మృతి.. 26 మందికి గాయాలు**

ఈ పది రోజుల ఉత్సవాల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో 13 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపిందని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు. బందోబస్తు విధుల్లో ఉన్న కొత్తగూడెం ఎస్ఐ వెంకన్న హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా, సైబరాబాద్ పరిధిలోని పటాన్‌చెరు వద్ద జరిగిన ప్రమాదంలో ఆరుగురు యువకులు మృతి చెందారు. శుక్రవారం ఉదయం ఖైరతాబాద్ గణేశ్ వద్ద ఒకరు, నిర్మల్‌లో ఊరేగింపు సమయంలో మరొకరు గుండెపోటుతో మరణించారు. డీజేల విపరీతమైన శబ్ద కాలుష్యం కారణంగా కూడా కొందరు ఆరోగ్య సమస్యలు, గుండెపోటు బారిన పడినట్లు డీజీపీ నిర్ధారించారు. వివిధ సంఘటనల్లో రాష్ట్రవ్యాప్తంగా 26 మందికి గాయాలయ్యాయి, అందులో అత్యధికంగా మల్కాజిగిరి పరిధిలోనే 17 మంది గాయపడ్డారని వెల్లడించారు. మొత్తంగా, అన్ని వర్గాల సమన్వయం, పటిష్టమైన పోలీసు భద్రతా చర్యలతో గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని డీజీపీ తెలిపారు.

### రాహుల్ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్‌లో ఘనంగా

# ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25(నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి లో గల రాహుల్ గ్రాండ్యూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ్ 2026 లో భాగంగా గ్రాండ్ లడ్డూ వేలం గణేష్ నిమజ్జన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరిగింది.రాహుల్ గ్రాండ్యూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ వేడుకలను సి.ఎస్. రెడ్డి , డా. సంజీవ , సంగాని కుమార్ , నాయక్ ,సూర్య,రవి , రామ్ రెడ్డి ,మహేందర్ ,వెంకటేష్ ముందుండి నడిపించారు.భక్తి, ఐక్యత, తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన ఈ నిమజ్జన కార్యక్రమం, గ్రాండ్యూర్ గణేష్ ఉత్సవాలకు మరపురాని ముగింపు పలికింది.ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి కుటుంబానికి వెల్ఫేర్ అసోసియేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


# రూ.5 లక్షలు పలికిన బాబుల్ రెడ్డి నగర్ 101 కిలోల గణేశ్ లడ్డు

### ఒక లక్ష ధర పలికిన 21 కిలోల లడ్డు

**బుద్వేల్, సెప్టెంబరు 25 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ గోపిక శ్రీ క్రిష్ణుణి వేషధారణలో 11 రోజుల పాటు పూజలందుకున్న వినాయకుని చేతిలో పూజలందుకున్న 101 కిలోల లడ్డు ధర రూ.5లక్షలు పలికింది. స్థానిక భక్తుడు, దుర్గా టిఫిన్ సెంటర్ నిర్వాహకులు రవి కిషోర్ వేలం పాట లో లడ్డు ను సొంతం చేసుకున్నారు. అదే ప్రాంగణంలో 21 కిలోల వినాయకుని లడ్డును ఒక లక్ష రూపాయలకు సోమ సందీప్ సొంతం చేసుకున్నారు.


బాబుల్ రెడ్డి నగర్ గణేష్


వినాయక లడ్డుతో సోమ కుటుంబ సభ్యులు

# అత్తాపూర్ గణేశ్ లడ్డు కోసం పోటాపోటి..

### రికార్డు ధర 13.21 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్న గుమ్మడి భూపాల్ రెడ్డి బ్రదర్స్


అత్తాపూర్ వినాయక లడ్డు ను రూ 13.21 లక్షల కు వేలం పాటలో తీసుకున్న గుమ్మడి భూపాల్ రెడ్డి బ్రదర్స్, వారి కుటుంబ సభ్యులు


గుమ్మడి బ్రదర్స్

**బుద్వేల్, సెప్టెంబరు 25 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ గణేశ్ లడ్డు వేలం పాట శుక్రవారం హోరాహోరీగా సాగింది. పురాతన శ్రీ పోచమ్మ ఆలయం వద్ద నవశక్తి భక్త సమాజ్ ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన గణేశ్ ఉత్సవాలలో 11 రోజుల పాటు వినాయకుని చేతిలో పూజలందుకున్న లడ్డును వేలం వేశారు. పోటీలో 50 మంది భక్తులు పాల్గొన్నారు. చివరి వరకు ఉత్కంఠ గా సాగిన వేలం పాటలో గుమ్మడి భూపాల్ రెడ్డి బ్రదర్స్ రూ.13.21 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్నారు. గత ఏడాది వేలం ధర తో పోలిస్తే ఈ సారి రూ.70వేలు అధిక ధర పలికింది. అనం తరం గణేశ్ శోభాయాత్ర ట్యాంక్ బండ్ కు బయలు దేరి వెళ్లింది.

# మహిళలు బాలికలపై జరుగుతున్న దాడులు అరికట్టాలి-ఎస్ఎఫ్ఐ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 25(నమస్తే ఉదయం):**

దేశంలో రోజురోజుకు మహిళలకు రక్షణ దొరకడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంజన ఆరోపించారు మహిళలు బాలికలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాగేశ్వరి డిగ్రీ ఉమెన్స్ కాళాశాలలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సంజన మాట్లాడుతూ రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నప్పటికీ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు ఇటీవల బీహార్ లో మైనర్ బాలికపై జరిగిన దాడి ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచార గతంలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు మహిళలపై జరుగుతున్న దారులు అత్యాచారాలు అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మహిళా రక్షణ సంబంధిత ప్రత్యేక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.




### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనోత్సవాలు


ఎస్ ఐ ఆర్ డీ పీ ఆర్ వినాయక లడ్డు ను రూ. 65.500 లకు వేలం పాటలో తీసుకున్న ఎం రాంబాబు యాదవ్, జి సతీష్, దివాకర్, రాజేష్, రాకేష్, మనోజ్, గిరీష్ లు


రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డు ను రూ. 1.28 లక్షలకు వేలం పాటలో తీసుకున్న మంగలారం కార్తీక్


హైదర్ గూడ నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డు ను రూ 2.65 లక్షల కు వేలం పాటలో తీసుకున్న దర్శన్ రెడ్డి

**బుద్వేల్, సెప్టెంబరు 25 (నమస్తే ఉదయం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. అత్తాపూర్, హైదర్ గూడ, ఉప్పర్ పల్లి పరిసర ప్రాంతాలకు చెం దీన గణనాధులను నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్ కు తీసుకువెళ్లారు. బుద్వేల్, రాజేంద్రనగర్ పరిసరాలలో ప్రతిష్టి 11 రోజుల పాటు పూజలు చేసిన వినాయకులను హనుమాన్ నగర్ పత్తికుంట లో నిమజ్జనం చేసారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ ల పర్యవేక్షణలో రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ ల ఇన్స్ పెక్టర్ లు వెంకటేశ్, సీతయ్య, శ్రీనివాస్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై.శ్రీధర్ పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.


ఉప్పర్ పల్లి శ్రీ వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని శోభా యాత్ర లో పాల్గొన్న టీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, హైదర్ గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు

### ఉప్పర్‌పల్లిలో ఘనంగా

# వినాయక శోభాయాత్ర

**బుద్వేల్, సెప్టెంబరు 25 (నమస్తే ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్ పల్లి లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప్పర్ పల్లిలోని వీరాంజనేయ భక్త సమాజ్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణనాథుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పసుపుల భానుచందర్ రెడ్డి రూ 8 లక్షలకు లడ్డును వేలం పాట లో తీసుకున్నారు. భక్తులు, నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తుల జైజై నినాదాలతో ఉప్పరపల్లి మార్మోగగా... భక్తిశ్రద్ధల మధ్య డప్పు వాయిద్యాలతో సందడి వాతావరణం గణనాథుడి నిమజ్జనం కన్నులపండువగా సాగింది.


కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

### వందేమాతరం గీతానికి

# 150 సంవత్సరాలు

**బుద్వేల్, సెప్టెంబరు 25 (నమస్తే ఉదయం)**

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నేతాజీ యువజన సంఘం సహకారంతో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, యువకులు, బస్తీ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి చేత పాడిన వం దేమాతరం గీతం తో శివరాంపల్లి బస్తీ పుర వీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్ర శర్మ హాజరై వందేమాతరం గీతం ఆవిర్భావం, స్వాతంత్ర్య ఉద్యమం లో దాని పాత్ర గురించి వివరించారు. సమితి అధ్యక్షులు - పెంద్యాల చంద్రమోహన్, సదాల చంద్రారెడ్డి, కార్యదర్శి జి అనిల్, కోశాధికారి శీలా సంతోష్, సభ్యులు భిక్షపతి, చక్రపాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం పద్మరాములు ముందుండి కార్యక్రమాన్ని నడిపించారు.




### అత్తాపూర్‌లో

# 3 లక్షల 30వేలు పలికిన లడ్డు

### వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న కాంట్రాక్టర్ ఏనుగు సుభాష్ రెడ్డి

**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 25(నమస్తే ఉదయం)**

అత్తాపూర్ శ్రీ రఘువీర భక్త సమాజం ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి లడ్డు మూడు లక్షల 30 వేలు పలికింది. శుక్రవారం జరిగిన లడ్డు వేలంలో స్థానిక కాంట్రాక్టర్ ఏనుగు సుభాష్ రెడ్డి చేసుకున్నాడు. లడ్డు కైవసం చేసుకున్న సుభాష్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి లు సన్మానించారు.

# దేశం అంత్యోదయం వైపు వెళ్తుంది

### ఆర్ఎస్ఎస్ ద్వారా సనాతన ధర్మాన్ని దేశం అంతటా వ్యాప్తి చెందింపజేసింది దీన్ దయాల్

### బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**



శేరిలింగంపల్లి నియోజకవర్గం, శంషిగూడ, జయనగర్ లో బిజెపి డివిజన్ అధ్యక్షులు తప్ప రఘు ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక బిజెపి నాయకులతో కలిసి విచ్చేసిన బీజేవైఎం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయుడు గొప్ప దేశభక్తుడని, రాజకీయ నాయకుడని వారు ప్రబోధించిన ఏకాత్మ మానవతా సిద్ధాంతం ద్వారానే భారతదేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందాని అన్నారు. ఉపాధ్యాయ కోరిక అంత్యోదయం అని గుర్తు చేసుకున్నారు. అంత్యోదయం అంటే ఈ దేశ స్వతంత్ర ఫలాలు దేశ మొదటి పౌరుడు నుండి చివరి పౌరుడి వరకు అందడమే అంత్యోదయం అని వారు చెప్పారు. వారు ఆర్ఎస్ఎస్ ద్వారా సనాతన ధర్మాన్ని దేశం అంతటా వ్యాప్తి చెందించారని గుర్తుచేసుకున్నారు, వారిని ఆదర్శంగా తీసుకొని యువత దేశ అభివృద్ధిలో ముందుకు సాగాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేశవరావు, రామరాజు, జిల్లా నాయకులు సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహ చారి, జయప్రకాష్, నరసింహ, లడ్డు, రమేష్, మహిళా నాయకురాలు స్వప్న, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ షాపుల అద్దె వసూళ్లు నిధుల దుర్వినియోగంపై విచారణ చేపడతాం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(నమస్తే ఉదయం):**

గద్వాల మున్సిపాలిటీలో పరిధిలోని మున్సిపల్ షాపుల అద్దె వసూళ్ల సొమ్ము దుర్వినియోగానికి విచారణ చేపడుతున్నట్లు గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకీరాం సాగర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గద్వాల మున్సిపాలిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న రాంప్రసాద్ మున్సిపల్ షాపుల అద్దెలు వసూళ్లు చేసి మున్సిపాలిటిలో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడాడు. సుమారు రూ.11 లక్షలకు పైగా మున్సిపల్ కు సంబంధించిన డబ్బులను దుర్వినియోగానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఈ వ్యవహారంపై గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేసిన అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదికను సమర్పించినట్లు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీలోని ఇతర ఆర్థిక లావాదేవీలను, రికార్డులను కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయి విచారణ ముగిసిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.



## గాంధీనగర్ పరిధిలో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, పట్వారీ శశిధర్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని "గాంధీ నగర్ వెల్ఫేర్ ఒ కల్చరల్ అసోసియేషన్" కమిటీ సభ్యులు, కాలనీవాసుల ఆహ్వానంమేరకు ముఖ్యఅతిథి "శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ తో కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు"పట్వారీ శశిధర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ తో కలిసి పట్వారీ శశిధర్ మండపనికి విచేయటం స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆశీర్వాదాలు పొంది, స్వయంగా ప్రజలకు, భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు, టీం పట్వారీ భారీ సంఖ్యలో పాల్గన్నారు.



## గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి పల్లకి సేవ, రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,సెప్టెంబర్ 25(నమస్తే ఉదయం):**

పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించిన స్వామివారి పల్లకి సేవ, రథయాత్ర కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్వామి వారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాజగోపురాలు పూర్తి చేయడం జరిగిందని సాలహారం పనులు త్వరలో పూర్తికానున్నయని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 11 రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.



## గణనాథుడు సేవలో కూకట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా

### పలు మండపంలో ప్రత్యేక పూజలు...అన్నదాన కార్యక్రమం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ ఎల్ఐసి ఫ్లాట్స్ లో వీబీఎస్ పంతులు, వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో శ్రీ వినాయక నవరాత్రుల సందర్భంగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా విచ్చేసి వినాయక స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండప నిర్వాహకులు సతీష్ అరోరా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ అరోరా మాట్లాడుతూ వినాయక నవరాత్రులు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతోపాటు, ప్రజల్లో ఐక్యత సోదర భావాన్ని సేవాస్ఫూర్తిని పెంపొందింప చేస్తుందని ఈ సందర్భంగా అయన తెలిపారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలు పై ఎల్లవేళలా ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతూరి గోపి, గోర్తి రాజేష్ రాయ్, వలవల నాయుడు, బి.రవి, వెంకట్ నారాయణ, సత్యనారాయణ, చైతన్య, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.






## విఘ్నేశ్వరుని నిమజ్జనానికి తరలి వెళ్లేటప్పుడు మండప నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్

గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ మాట్లాడుతూ నవరాత్రులు పూజలందుకున్న పార్వతి పుత్రుణ్ణి నిమర్జన కార్యక్రమంలో రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మండప నిర్వాహకులు చుకోవాలని, కమిటీ సభ్యుల భాద్యతగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులకు సహకరించి విఙ్ణేశ్వరుని ఆనందంగా సాగనంపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండపం కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ

### కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

**పటాన్ చెరు,సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం):**

పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పరామర్శించారు.శ్రీకాంత్ గౌడ్ తండ్రి గడిల కుమార్ గౌడ్ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇస్నాపూర్‌లోని శ్రీకాంత్ గౌడ్ నివాసానికి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెళ్లారు. ముందుగా కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, కుమార్ గౌడ్ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గడీల కుమార్ గౌడ్ ను పరామర్శించారు. ఇటీవల కుమార్ గౌడ్ తండ్రి గడిల ఈశ్వరయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మేక్ ఇన్ ఇండియాతో మార్పు స్పష్టంగా ఉంది'

### ప్రధాని మోదీ పోస్ట్- కాంగ్రెస్ పార్టీ కౌంటర్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 (నమస్తే ఉదయం)**

2014లో మొదలైన మేక్ ఇన్ ఇండియాకు 12 ఏళ్లు- తయారీ, పెట్టుబడులు, ఎగుమతుల్లో మార్పు కనిపిస్తోందన్న ప్రధాని మోదీ- ఆశించిన స్థాయిలో ప్రైవేట్ పెట్టుబడులు, ఉద్యోగాల పెరుగుదల లేదన్న కాంగ్రెస్

భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా సోషల్ మీడియాలో ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 12 ఏళ్ల తర్వాత వివిధ రంగాల్లో వచ్చిన మార్పులను ఆయన తన పోస్ట్‌లో ప్రస్తావించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ, భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

**'వివిధ రంగాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది'**

అయితే 2014 సెప్టెంబర్ 25న ప్రధాని నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెట్టుబడులను ఆకర్షించడం, తయారీని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, మౌలిక వసతులను బలోపేతం చేయడం ఆ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. "భారత్‌లో మరింత తయారీ. భారత్‌లో మరింత పెట్టుబడి. భారత్ నుంచి మరింత ఎగుమతులు. వివిధ రంగాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని మోదీ పోస్టులో చెప్పారు. దేశం అభివృద్ధి చెందేందుకు అవసరమైన మౌలిక వసతులు, వ్యాపార అవకాశాలు, ఆవిష్కరణలను మేక్ ఇన్ ఇండియా ప్రోత్సహిస్తోందని చెప్పారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733